క్లుప్తంగా

పీహెచ్‌సీల్లో కాన్పుల సంఖ్య పెంచండి



రుద్రవరం పీహెచ్‌సీలో రికార్డులను పరిశీలిస్తున్న అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ

రుద్రవరం: ప్రభుత్వ వైద్యశాలల్లో కాన్పుల సంఖ్య పెంచాలని అడిషనల్ డీఎంఅండ్‌హెచ్‌ఓ శరదాబాయి, ప్రోగ్రాం అధికారి లక్ష్మీ ప్రసన్న సూచించారు. స్థానిక ప్రభుత్వ వైద్యశాలను శనివారం వారు వేర్వేరుగా సందర్శించారు. ఈ సందర్భంగా వసతులు,రోగులకు అందిస్తున్న సేవలు, వాటికి సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం పలువురు గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.హైరిస్క్ ఉన్న గర్భిణులు కాన్పులకు వస్తే వారిని గుర్తించి నంద్యాలకు రెఫర్ చేయాలని డాక్టర్ ప్రసాదుకు సూచించారు. అలాగే సిబ్బంది విధుల పట్ల అలసత్వం లేకుండా సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు.

ఆలయాల్లో ప్రత్యేక పూజలు

ఉయ్యాలవాడ: మండలంలోని ఆర్.జంబులదిన్నె, ఉయ్యాలవాడ, సుద్దమల్ల, ఇంజేడు గ్రామాల్లో వెలిసిన శ్రీ అభయాంజనేయ స్వామి, శ్రీ లక్ష్మీనరసింహ కంబగిరిస్వామి, శ్రీ లక్ష్మీవేంకటేశ్వరస్వామి ఆలయాల్లో శ్రావణ మాసం చివరి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా గ్రామాల్లో భక్తులు ఉదయాన్నే ఆలయాలకు చేరుకుని కుంకుమార్చన, ఆకుపూజ, అభిషేకాలు చేశారు. అర్చకులు లక్ష్మణస్వామి, భాస్కరశర్మ, కమలేషశర్మ, అనంతయ్య భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

పౌష్టికాహారం తీసుకోవాలి

రుద్రవరం: గర్భిణులు,బాలింతలు మంచి పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని రుద్రవరం పీహెచ్‌సీ వైద్యురాలు శ్రావణి తెలిపారు. మండలంలోని ఎల్లావత్తుల అంగన్‌వాడీ-2 కేంద్రంలో శనివారం పోషణ మాసోత్సవం సందర్భంగా కార్యక్రమం నిర్వహించారు.
చాగలమర్రి: గర్భిణులు, బాలింతలు పోషక విలువలున్న ఆహారం తీసుకోవాలని, అలాగే తక్కువ బరువుతో జన్మించిన పిల్లల పట్ల తల్లులు శ్రద్ధ తీసుకోవాలని స్థానిక హెల్త్ సూపర్ వైజర్ సీతారాములమ్మ తెలిపారు. శనివారం స్థానిక 17వ అంగన్‌వాడీ కేంద్రంలో కార్యకర్త చంద్రకళ ఆధ్వర్యంలో సంపూర్ణ పౌష్టికాహార మాసోత్సవం సందర్భంగా గర్భిణులు, బాలింతలకు అవగాహన సదస్సు నిర్వహించారు.

పోస్టల్ పథకాలను వినియోగించుకోండి

శిరివెళ్ల: పోస్టల్ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పోస్టల్ ఇన్‌స్పెక్టర్ చంద్రమౌళీశ్వరరెడ్డి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో జనంలోకి మనం అనే కార్యక్రమం జరిగింది. ఆయన మాట్లాడుతూ ప్రజల కోసం అటల్ పెన్షన్, ప్రధానమంత్రి బీమా యోజన, పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ వంటి పథకాలు అమలు చేస్తున్నామన్నారు. అలాగే పొదుపు ఖాతాలు, సుకన్య సమృద్ధి యోజనను వినియోగించుకోవాలని కోరారు. సబ్ పోస్ట్ మాస్టర్ శ్రీనివాసులు, ఉప సర్పంచు ఇంతియాజ్, పోస్టల్ సిబ్బంది పాల్గొన్నారు.

'విశ్వకర్మ యోజన'ను సద్వినియోగం చేసుకోండి

నంద్యాల(అర్బన్): చేతి వృత్తుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన విశ్వకర్మ యోజన పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఐపీఓ (ఇండస్ట్రీయల్ ప్రమోటివ్ ఆఫీసర్) చంద్రశేఖర్ తెలిపారు. స్థానిక 15వ వార్డు సచివాలయంలో శనివారం చేతివృత్తిదారులతో సమావేశం నిర్వహించారు. జేసీఎస్ టౌన్ కన్వీనర్ సన్నల సాయిరాంరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో చంద్రశేఖర్ మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ పథకానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. అర్హత సాధించిన వారికి శిక్షణ ఇవ్వడమే కాకుండా రూ.15వేల విలువజేసే పనిముట్లను ఇస్తారని చెప్పారు. తక్కువ వడ్డీతో బ్యాంకుల ద్వారా రుణాలు కూడా తీసుకోవచ్చని పేర్కొన్నారు.

ఆకట్టుకుంటున్న గణనాథుడి చిత్రాలు



నవధాన్యాలపై వినాయకుడిని చిత్రించిన దృశ్యం



నంద్యాల(అర్బన్): ఈనెల 18వ తేదీన జరగనున్న వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని నంద్యాల చిత్రకారుడు చింతలపల్లె కోటేష్ గీసిన గణనాథుడి చిత్రాలు ఆకట్టుకుంటున్నాయి. డ్రాయింగ్ చార్ట్, చిరుధాన్యాలు, సూక్ష్మ చిత్రకళలతో దాదాపు 54 చిత్రాలు గీశారు. ఏనుగు తొండంపై కూర్చొని భక్తులకు ఆశీర్వచనాలు ఇస్తున్న చిత్రం, పసుపు, కుంకుమ, సింధూరం వంటి పూజా ద్రవ్యాలతో వినాయకుడి జీవిత చరిత్ర తెలిపే చిత్రం శనగ, అలసంద, కంది, గోధుమ, జొన్న, తదితర నవధాన్యాలపై వేసిన చిత్రాలు, మూడు ముఖాలతో ఉన్న స్వామి, మూషికల రథంపై వస్తున్న వినాయకుడి చిత్రాలు ప్రశంసలు పొందాయి.

అవినీతి నిజమని తేలిపోవడంతో చంద్రబాబు అరెస్ట్

- బాబు అరెస్ట్‌పై స్పందించని టీడీపీ నాయకులు
- మిన్నకుండిపోయిన కార్యకర్తలు
- విధ్వంసానికి కుట్ర పన్నిన అఖిలప్రియ
- నాయకులు, కార్యకర్తలు పట్టించుకోకపోవడంపై అవాక్కు

ఆళ్లగడ్డ: స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో ప్రధాన సూత్రదారి, పాత్రదారి చంద్రబాబు అని తేలిపోవడంతో సీఐడీ అధికారులు శనివారం ఉదయం అరెస్ట్ చేశారు. అయితే ఆయనను అరెస్ట్ చేస్తే రాష్ట్రం తగలబడిపోతుందని, అల్లకల్లోలం అయిపోతుందని టీడీపీ నేతలు ప్రగల్భాలు పలికారు. తీరా పోలీసులు ఇచ్చిన సమాధానంతో అవినీతి తెలిసిపోయిందని.. తేలుకుట్టిన దొంగల్లా మిన్నకుండిపోయారు. చంద్రబాబును అరెస్ట్ చేసిన నేపథ్యంలో అక్కడే ఉన్న అఖిలప్రియను ముందస్తుగా అరెస్ట్ చేసి మహానంది పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సమయంలో ఆమె చంద్రబాబును అన్యాయంగా అరెస్ట్ చేశారు.. అందరూ రోడ్ల మీదకు రండి.. తిరగబడండి.. బస్సులు ఆపండి..దుకాణాలు బంద్ చేయించండి అని వాట్సాప్ మెసేజ్ చేసింది. అయి నా కనీస స్పందన కనిపించకపోవడంతో కంగుతినడం ఆమె వంతైంది. దీంతో ఆమె సొంత పూచీకత్తుపై విడుదలై దిక్కుతోచక ఇంటికే పరిమితమయ్యారు. అయితే ఆర్టీసీ బస్సులు యథావిధిగా నడిచాయి.వ్యాపారాలు రోజు మాదిరిగానే కొనసాగాయి.

ఆధారాలతోనే బాబు అరెస్టు



అన్ని ఆధారాలు చూసుకునే చంద్రబాబును సీఐడీ అరెస్టు చేసింది. తన పాలనలో బాబు ఎన్నో అవకతవకలు, ఆర్థిక నేరాలకు పాల్పడ్డాడు. ఆయనపై అనేక కేసులు ఉన్నాయి. కోర్టుల్లో స్టేలు తెచ్చుకొని కాలం గడుపుతున్నాడు. నంద్యాలలో అరెస్టు చేయడంపై ప్రజలు, మేధావుల నుంచి స్పందన రాకపోవడానికి కారణం దోపిడీ నిజం కాబట్టే.

– అబ్దుల్ సలాం, జిల్లా వక్ఫ్‌బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు, శిరివెళ్ల

అన్ని ఆధారాలతోనే చంద్రబాబు అరెస్ట్



స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో చంద్రబాబు అడ్డంగా దొరికిపోయాడు. జీఎస్టీ, ఇంటెలిజెన్స్, ఐటీ, ఈడీ, సెబ్ అధికారులు చేసిన దర్యాప్తు ఆధారంగా అవినీతి జరిగినట్లు రుజువైంది. సీఐడీ అధికారులు అన్ని ఆధారాలతోనే ఆయనను అరెస్ట్ చేశారు. తాను చేసిన తప్పును కప్పిపుచ్చుకోలేక బీరాల పలుకుతున్నాడు.

– ప్రతాప్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ లీగల్ సెల్ పట్టణ అధ్యక్షుడు

టీడీపీకి కౌంట్ డౌన్ మొదలైంది



2019 సాధారణ ఎన్నికల్లో 23 అసెంబ్లీ స్థానాలకు పడిపోయిన తెలుగుదేశం పార్టీ ప్రస్తుతం పతనావస్థకు చేరుకుంది. స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో అవినీతికి పాల్పడి చంద్రబాబు అరెస్ట్ కావడంతో ఆ పార్టీకి కౌంట్‌డౌన్ మొదలైంది. పదేళ్ల జైలు శిక్షపడే ఈ కేసులో బాబు బయటకు వచ్చే పరిస్థితి లేదు. పార్టీ పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్న స్థితిలో చంద్రబాబు అరెస్ట్ కావడంతో తెలుగు దేశం పార్టీ చుక్కానీ లేని నావలా తయారైంది.

– రాజునాయక్, జీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు

ఆధారాలతో పట్టుబడ్డాడు



చంద్రబాబునాయుడు తన ప్రభుత్వ హయాంలో భారీ స్కాంకు పాల్పడినట్లు ఆధారాలతో పట్టుబడ్డాడు. అందుకే స్థానిక టీడీపీ నాయకులు కనీసం నిరసన వ్యక్తం చేయడానికి కూడా ముందుకు రాలేకపోయారు. ఎప్పటికైనా అక్రమాలు వెలుగులోకి రావాల్సిందే.

–గంధం రాఘవరెడ్డి, ఆళ్లగడ్డ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్

తప్పులు చేసినందుకే అరెస్టు



స్కిల్ డెవలప్‌మెంట్ కుంభకోణం కేసులో ప్రధాన నిందితుడు కాబట్టే చంద్రబాబును అరెస్ట్ చేసినా టీడీపీ నాయకులు, కార్యకర్తలు సిగ్గుతో బయటకు రాలేకపోతున్నారు. అవినీతి చేస్తే పట్టుకోలేరనుకోవడం పెద్ద తప్పు. నిజం ఎప్పుడైనా బయటపడాల్సిందే.

– అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపీపీ, దొర్నిపాడు

నిప్పు పప్పులో కాలేశాడు



ఎప్పుడూ నిప్పు అని చెప్పుకునే బాబు ఎన్నోసార్లు తప్పులు చేసి పప్పులో కాలేశాడు. నంద్యాలలో సీఐడీ అరెస్టు చేసి ప్రధాన నిందితుడిగా ప్రకటించడంతో నాయకులు, కార్యకర్తలు తట్టుకోలేకపోతున్నారు. చంద్రబాబు వివిధ కేసుల్లో తెచ్చుకున్న స్టేలను ఎత్తివేయాలి. అన్ని కేసులు నేరం రుజువు అయినవే. ఇవన్నీ వస్తే చంద్రబాబు జైల్లోనే కూర్చోవాల్సిందే. ఇప్పటికైనా అవినీతిపరులు ఎవరో తెలిసిపోయింది.

–రాఘవేంద్రారెడ్డి, ఎంపీపీ, ఆళ్లగడ్డ

చట్టం తనపని తాను చేస్తుంది



ఆర్థిక నేరాలకు పాల్పడితే చట్టం చూస్తూ కూర్చోదు. తన పని తాను చేస్తుంది. 2017లో ముఖ్యమంత్రి హోదాలో ఉండి చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో ప్రజల సొమ్మును దోచుకోవడం నిజమని నిరూపితం కావడంతోనే సీఐడీ అరెస్ట్ చేసింది. నిజమని తెలియడంతోనే ఆపార్టీ నేతల నుంచి స్పందన కొరవడింది.

– జి.లక్ష్మీదేవి, జెడ్పీటీసీ, చాగలమర్రి

లోక్ అదాలత్‌తో సత్వర న్యాయం



లోక్అదాలత్‌లో కేసులు పరిష్కరిస్తున్న మూడవ అదనపు జిల్లా జడ్జి వాసు

నంద్యాల(వ్యవసాయం): లోక్ అదాలత్‌లో కక్షిదారులకు సత్వర న్యాయం లభిస్తుందని మూడవ అదనపు జిల్లా జడ్జి, లోక్ అదాలత్ చైర్మన్ వాసు పేర్కొన్నారు. శనివారం జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమాన్ని కోర్టు ఆవరణలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లోక్ అదాలత్ కార్యక్రమంలో 2,180 కేసులు పరిష్కారం కావడంతో పాటు పలు కేసుల్లో కక్షిదారులకు రూ. 3.08 కోట్ల పరిహారం అందించామన్నారు. చిన్న చిన్న సమస్యలకు న్యాయ స్థానాలను ఆశ్రయించకుండా లోక్అదాలత్‌కు వెళ్తే సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. ఒక్క క్షమాపణతో ఎంత పెద్ద గొడవైనా సద్దుమణుగుతుందన్నారు. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి రాధారాణి మట్లాడుతూ రాజీ కాగల పరిష్కారం కోసం న్యాయవాదులు, పోలీసులు ఎంతో కృషి చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ మాట్లాడుతూ కుటుంబ కలహాల వలన భార్యాభర్తలు కోర్టును ఆశ్రయిస్తే పిల్లల భవిష్యత్తు దెబ్బ తింటుందన్నారు. సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ రామిరెడ్డిగారి రాంభూపాల్‌రెడ్డి మాట్లాడుతూ రాజీయే రాజమార్గమని కక్షిదారులు తెలుసుకోవాలన్నారు. లోక్అదాలత్‌లో 74 మోటర్ వెహికల్ ప్రమాద కేసులు, సివిల్ కేసులు 51, క్రిమినల్ కేసులు 233, అక్రమ రవాణా కేసులు 34, పిటీ కేసులు 1,780, బ్యాంక్ కేసులు 8 పరిష్కారమయ్యాయన్నారు. ఏజీపీ జగన్‌మోహన్‌రెడ్డి, వివేకానంద రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, తిమ్మారెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఓబుల్‌రెడ్డి, దుర్గాప్రసాద్, చంద్రశేఖర్ తదితర సీనియర్, జూనియర్ లోక్అదాలత్ సిబ్బంది భాస్కర్, రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

ప్రజలందరికీ మంచి చేస్తున్నాం



మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల (సిటీ): ప్రజలకు మంచి చేస్తున్నాం కాబట్టే ధైర్యంగా ఇంటింటికీ వెళ్తున్నామని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. మనసున్న మారాజు జగనన్న ప్రభుత్వంలో అందరికీ మంచే జరుగుతుందన్నారు. శనివారం పట్టణంలోని 8వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం వార్డు ఇన్‌చార్జ్ నిజాం ఖాన్, కౌన్సిలర్ తాహిద్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికీ వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీఎం జగనన్న ప్రజలకు మంచి చేయాలని సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే టీడీపీ నాయకులు వాటిని విమర్శిస్తూ దుష్ట రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. మంచి జరిగిన విషయాన్ని దృష్టిలో ఉంచుకుని మరోమారు వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరారు. అలాగే నంద్యాల అభివృద్ధికి తోడ్పాటు అందించి ఆశీర్వదించాలని కోరారు. అనంతరం ప్రభుత్వం అందించే పథకాలకు సంబంధించిన బుక్‌లెట్‌లను ప్రజలకు అందజేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ షేక్ మాబున్నిసా, రాష్ట్ర బెస్త సంఘం డైరెక్టర్ చంద్రశేఖర్, నాయకులు గన్నీ బ్యాగ్స్ షేక్ష, ఆమిన్, హుసేన్, రియాజ్, సలీమ్, రషీద్, మహేష్, ఆదినారాయణ, కాశీం, ఫరూక్, మాలిక్ బాషా, ఖాజా ఖాన్, అన్వర్, ఆర్టీసీ వలి, రసూల్, షఫీ పాల్గొన్నారు.

అన్నదానం



భోజనం వడ్డిస్తున్న శకుంతలమ్మ

గోస్పాడు: యాళ్లూరు ప్రభుత్వ హాస్పిటల్‌లో శనివారం వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బెక్కెం శకుంతలమ్మ అన్నదానం చేశారు. ఆమె మాట్లాడుతూ చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు ఆసుపత్రిలో వైద్యం చేయించుకునేందుకు వస్తున్నారని వారికి మధ్యాహ్న సమయంలో ఇబ్బందులు పడుతుండటాన్ని గమనించి భోజనాలు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. డాక్టర్లు రాజేష్,ప్రశాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

పట్టణాభివృద్ధికి సహకరించండి



మాట్లాడుతున్న కమిషనర్ రవిచంద్రారెడ్డి

నంద్యాల(సిటీ): పట్టణాభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని మున్సిపల్ కమిషనర్ రవిచంద్రారెడ్డి కోరారు. శనివారం స్థానిక కార్యాలయంలో ఆర్ అండ్‌బీ డీఈ సుబ్బారాయడుతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ బొమ్మలసత్రం నుంచి నూనెపల్లె వరకు రహదారికి ఇరువైపులా ఉన్న ఆక్రమణలు తొలగించి రూ.13.4కోట్లతో నూతన రోడ్డు, డ్రైన్లు, రహదారి మధ్యలో డివైడర్లు, ఫుట్‌పాత్‌లు నిర్మిస్తామని తెలిపారు. ఇది వరకే రహదారి వెంట ఉన్న 534 మందిని గుర్తించామన్నారు. ఆయా స్థలాల్లోని నిరాశ్రయులకు ఇప్పటికే టిడ్కో గృహాల్లో 209 మందికి పక్కా గృహాలు, జగనన్న లే అవుట్ లో మిగిలిన 325 మందికి ఇళ్ల పట్టాలు అందజేశారన్నారు. రహదారి వెంట ఉన్న ఆక్రమిత స్థలాల్లో ఉన్న నిర్మాణాలను స్వయంగా తొలగించుకునేందుకు మున్సిపల్, ఆర్‌అండ్‌బీ అధికారులు 14 రోజుల గడువు ఇచ్చామని చెప్పారు.

ప్రారంభోత్సవానికి ముస్తాబు





అందంగా రంగులతో ముస్తాబు అవుతున్న పీహెచ్‌సీ భవనం,అంతర్భాగంలో బండలు పరుస్తున్న దృశ్యం

- రూ.1.85 కోట్లతో ఆలమూరు పీహెచ్‌సీ భవన నిర్మాణం
- తుది మెరుగులు దిద్దుకుంటున్న భవనం

రుద్రవరం: మండలంలోని ఆలమూరులో రూ.1.85 కోట్లతో చేపట్టిన ప్రభుత్వ వైద్యశాల నూతన భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. అంతర్భాగంలో అక్కడక్కడ మిగిలిన బండ పరుపు పనులు చేస్తున్నారు. అలాగే గదుల్లో రంగులు వేయడం, విద్యుత్ పనులు, తలుపులు అమర్చడం వంటి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. బయటి భాగంలో మాత్రం ఆకర్షణీయ రంగులతో భవనాన్ని ముస్తాబు చేస్తున్నారు. పనులు నాలుగైదు రోజుల్లో పూర్తవుతాయని అనంతరం ప్రారంభోత్సవం ఉంటుందని ఆర్‌అండ్‌బీ ఏఈ వెకటేశ్వర రెడ్డి తెలిపారు. గతంలో ఉన్న పీహెచ్‌సీ భవనం శిథిలమవడంతో కొద్ది పాటి వర్షానికే పాటుకెత్తేది. సమస్యను గత ప్రభుత్వం పరిష్కరించకపోవడంతో సిబ్బంది, రోగులకు అవస్థలు తప్పలేదు. అయితే వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం నిధులు విడుదల చేయడంతో పనులు వేగంగా పూర్తయ్యాయి. త్వరలో నూతన భవనం వినియోగంలో రానుందని, తమ సమస్యలు పరిష్కారం అవుతున్నందుకు ఆలమూరు పీహెచ్‌సీ వైద్య బృందం సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

చంద్రబాబు అరెస్ట్‌లో రాజకీయం లేదు

- అవినీతి రుజువైంది కాబట్టే అరెస్ట్ చేశారు
- తప్పు చేశానన్న భయం చంద్రబాబులో కనిపిస్తోంది
- తనను అరెస్ట్ చేస్తారంటూ ముందుగానే ఆందోళన



మాట్లాడుతున్న ఎంపీ పోచా, ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల: చంద్రబాబు అరెస్ట్‌లో రాజకీయం లేదని, తప్పు చేశానన్న భయం ఆయనలో కనపడిందని నంద్యాల ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తాను నీతి పరుడునని, నిప్పునని చెప్పుకుంటూ ప్రజాధనాన్ని స్వాహా చేస్తే నిప్పు నాయుడిని దేవుడు చూస్తూ ఊరుకోడని తగిన శాస్తి జరిపిస్తాడని స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్ అవినీతి రుజువు చేసిందన్నారు. పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో శనివారం రూ.371 కోట్ల స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిని నంద్యాలలో అరెస్ట్ చేసిన సంఘటనపై పార్టీ ముఖ్యనేతలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. వారు మాట్లాడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌లో రూ.371 కోట్ల ప్రభుత్వ సొమ్మును హవాలా పేరుతో 70 సెల్ కంపెనీలను సృష్టించి ప్రజాధనాన్ని దారి మళ్లించారన్నారు. అంతర్జాతీయ కంపెనీ అయిన సీమెన్స్, స్కిల్ డెవలప్‌మెంట్ స్కామ్‌తో తమకు సంబంధం లేదని స్పష్టం చేసిందన్నారు. సీఐడీ అధికారులు అన్ని ఆధారాలతోనే చంద్రబాబును అరెస్ట్ చేశారన్నారు. 14ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా, 45ఏళ్ల రాజకీయ అనుభవం ఉందంటున్న చంద్రబాబు నంద్యాల బహిరంగ సభ జనాలు లేక వెలవెలబోయిందన్నారు. నంద్యాలలో అభివృద్ధి జరగడం లేదనడం అర్థం లేనిదన్నారు. రూ.475 కోట్లతో మెడికల్ కళాశాల, సర్వజన ఆసుపత్రిలో అధునాత పరికరాలతో ఆరేషన్ థియేటర్లు, మిరి యార్డు, సచివాలయాలు, హెల్త్ సెంటర్లు, వేలాది మందికి ఇళ్లపట్టాలు ఇవ్వడం అభివృద్ధి కాదా అని ప్రశ్నించారు. టీడీపీలో బొలేరో బ్యాచ్‌ను పక్కన పెట్టుకుని తమపై ఇసుక దందా చేస్తున్నారని ఆరోపించడం తగదన్నారు. సమావేశంలో రాష్ట్ర మార్క్‌ఫెడ్ చైర్మన్ పీపీ నాగిరెడ్డి, రాష్ట్ర ఫుడ్ ప్రాసెసింగ్ డెవలప్‌మెంట్ చైర్మన్ రామలింగారెడ్డి, మునిసిపల్ వైస్ చైర్మన్ పాంశావలి, మార్కెట్ యార్డ్ చైర్మన్ మహేశ్వరరెడ్డి, రాష్ట్ర డైరెక్టర్లు చంద్రశేఖర్, సునీతా అమృతరాజ్, సుబ్బరాయుడు, శంకర్‌నాయక్, లక్ష్మీనారాయణ, రహంతుల్లా, కిరణ్, రమణ, అంజి, రవికుమార్ పాల్గొన్నారు.

విద్యుత్ బకాయిలు చెల్లించాలి

దొర్నిపాడు: మండలంలో పెండింగ్‌లో ఉన్న ఎస్సీ, ఎస్టీ వినియోగదారుల విద్యుత్ బకాయిలను చెల్లించాలని ఎస్‌ఎల్‌ఐ అయ్యన్న సూచించారు. మండలంలో రూ.22 లక్షలు బకాయిలు ఉన్నాయన్నారు. 200 యూనిట్ల వరకు మాత్రమే ఉచితంగా ఇస్తారని దాటితే వచ్చిన బిల్లు మొత్తం చెల్లించాల్సి ఉంటుందన్నారు. విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలని ఎస్సీ,ఎస్టీలకు అవగాహన కల్పించారు. సిబ్బంది శ్రీనివాసరెడ్డి, గోపాల్‌రెడ్డి, నాగయ్య, సురేంద్ర, మనోహర్, వంశీ, పుల్లయ్య పాల్గొన్నారు.

ప్రో వాలీబాల్ పోటీలు ప్రారంభం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న ఎమ్మెల్యే శిల్పా రవి

నంద్యాల(న్యూటౌన్): స్థానిక ఎన్‌జీఓ కాలనీలోనున్న గురురాజ ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో శనివారం ప్రో వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. పాఠశాల డైరెక్టర్ షేక్షావలిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డి, ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ రవికృష్ణ, గురురాఘవేంద్ర విద్యాసంస్థల అధినేత దస్తగిరిరెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అనంతరం క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. విద్యార్థులను 15 బృందాలుగా విభజించి ప్రో వాలీబాల్ పోటీలు నిర్వహించారు. సీనియర్ వ్యాయామ ఉపాధ్యాయులు మోహన్‌రెడ్డి, శివలింగం, కిశోర్, భరత్‌రెడ్డి, రాజేష్ పాల్గొన్నారు.

యువత ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలి

నంద్యాల(అర్బన్): ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా నిరుద్యోగ యువత స్వయం ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవాలని ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి తెలిపారు. పట్టణంలోని శ్రీనివాస సెంటర్లో శనివారం ఐడీఎల్ కంప్యూటర్ ఇనిస్టిట్యూట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఇనిస్టిట్యూట్ నిర్వాహకులు దేవేంద్రనాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతి ఒక్కరికీ కంప్యూటర్ పరిజ్ఞానం అవసరమన్నారు.

వర్గీకరణ బిల్లు పెట్టాలి

ఆళ్లగడ్డ: ప్రస్తుత పార్లమెంట్ సమావేశల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని, లేకుంటే బీజేపీకి గుణపాఠం తప్పదని ఎమ్మార్పీఎస్ నాయకులు హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించి ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన దీక్ష చేపట్టారు. అనంతరం తహసీల్దార్ హరినాథరావుకు వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పార్లమెంట్ చివరి సమావేశాల్లోనైనా ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించే బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. నాయకులు మేకల దస్తగిరి, ఓబులేసు పాల్గొన్నారు.

12 నుంచి మండలస్థాయి ఎంపిక పోటీలు

ఆళ్లగడ: ఈ నెల 12వ తేదీ నుంచిమండలస్థాయి స్కూల్ గేమ్స్ పోటీలు నిర్వహిస్తామని ఎంఈఓ శోభావివేకవతి శనివారం తెలిపారు. పోటీలు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర (పాలసాగరం) పాఠశాలలో నిర్వహించడం జరుగుతుందన్నారు. రాష్ట్ర స్కూల్ గేమ్స్ సమాఖ్య (ఎస్‌జీఎఫ్) ఆధ్వర్యంలో అన్ని యాజమాన్యాల స్కూళ్ల విద్యార్థులకు 9 రకాల క్రీడల పోటీలు నిర్వహించి ప్రతిభ చూపిన వారిని పోటీలకు ఎంపిక చేస్తారని చెప్పారు. ఇక్కడ రాణించిన వారు నియోజకవర్గ స్థాయి పోటీలకు ఎంపికవుతారన్నారు.

చాగలమర్రిలో..

చాగలమర్రి: స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా ప్రాంగణంలో ఈ నెల 12వ తేదీ నుంచి మండల స్థాయి పాఠశాలల క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు హెచ్‌ఎం ఎం.కోటయ్య తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 9 క్రీడాంశాల్లో పోటీలు నిర్వహిస్తారన్నారు. అండర్ 14, 17 విభాగాల్లో బాల,బాలికలకు కబడ్డీ, ఖోఖో, త్రోబాల్, బాల్ బ్యాడ్మింటన్, వాలీబాల్, యోగా, టెన్నికాయిట్‌లతో పాటు అథ్లెటిక్ పోటీలను నిర్వహిస్తున్నామన్నారు.

చట్టం దృష్టిలో అందరూ సమానులే



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

చాగలమర్రి: తప్పు చేసిన ఎంతవారైనా చట్టం దృష్టిలో అందరూ సమానులేనని మరోసారి నిరూపితమైందని వైఎస్సార్‌సీపీ మైనార్టీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ బాబులాల్ అన్నారు. శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తాను అధికారంలో ఉన్నప్పుడు స్కిల్ డెవలప్‌మెంట్ పేరుతో కోట్లాది రూపాయల ప్రజాధనాన్ని కొల్లగొట్టిన తీరు వెల్లడవడంతో సీఐడీ అధికారులు అరెస్ట్ చేయడం సబబేనన్నారు. ఇప్పటికే పలు కేసుల్లో స్టే తెచ్చుకొని గడుపుతున్నారని, ఇన్నేళ్లకు న్యాయం నిలదీసిందన్నారు. అవినీతి అక్రమాలు నిజమని నిరూపితం కావడంతోనే టీడీపీ నాయకులు కిక్కురుమనడం లేదన్నారు. చివరకు పార్టీ కార్యకర్తలు సిగ్గుతో బయటకు రావడానికి జంకుతున్నారన్నారు. ఇప్పటికైనా నిజం ఒప్పుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీటీసీ పి.సత్యనారాయణ, వైస్ ఎంపీపీ ముల్లా. రఫి, ఉపసర్పంచ్ షేక్.మహమ్మద్ సోహెల్, కో-ఆప్షన్ సభ్యుడు జి.ఇబ్రహీం, పెయింటర్ రఫి, గణేష్‌రెడ్డి, గేట్ల మాబుసాబ్, వెంకటరమణ తదితరులున్నారు.

రీసర్వేతో భూ సమస్యలకు పరిష్కారం



శ్రీరంగాపురం పొలాల హద్దుల్లో రాళ్లు పాతుతున్న దృశ్యం

రుద్రవరం: రీ సర్వేతోనే రైతుల భూ సమస్యలు పరిష్కారం అవుతున్నాయని తహసీల్దారు రవీంద్ర ప్రసాదు అన్నారు. మండలంలోని శ్రీరంగాపురం గ్రామంలో రీ సర్వే పూర్తవడంతో ఇటీవల గ్రామ రైతులకు జగనన్న భూ రక్ష పత్రాలు పంపిణీ చేశారు. శనివారం ఆ పత్రాల వారీగా రైతుల పొలాల్లో హద్దు రాళ్లను పాతించే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఇందుకు రెవెన్యూ అధికారులు, ఆళ్లగడ్డ వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మన్ గంధం రాఘవరెడ్డితో భూమి పూజ చేశారు. డిప్యూటీ తహసీల్దారు మహబూబ్ బాషా, వీఆర్వో నీలకంఠం, నాయకులు మధు, పామన్న, రమణ ఉన్నారు.

వైద్య సేవలు సద్వినియోగం చేసుకోండి



గర్భిణికి వైద్యపరీక్షలు చేస్తున్న డాక్టర్ నాగేంద్ర

దొర్నిపాడు: డాక్టర్ వైఎస్సార్ హెల్త్‌క్లినిక్ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ నాగేంద్ర సూచించారు. శనివారం మండలంలోని క్రిష్టిపాడు గ్రామ హెల్త్‌క్లినిక్‌లో వైద్యసేవలు అందించారు. గర్భిణులకు బీపీ, షుగర్, రక్తపరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ బాలింతలు, గర్భిణులు పౌష్టికాహారం తీసుకుంటే బిడ్డ, తల్లి ఆరోగ్యంగా ఉంటారని చెప్పారు. ఎంఎల్‌హెచ్‌పీ విమల, ఆశా వర్కర్ లక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ రామారావు ఉన్నారు.

రాజీమార్గమే రాజమార్గం



కక్షిదారులతో మాట్లాడుతున్న జడ్జి సుజాత

ఆళ్లగడ్డ: ఎలాంటి సమస్యలైనా రాజీ మార్గం ద్వారా సకాలంలో పరిష్కరించుకోవచ్చునని న్యాయమూర్తి వాసు అన్నారు. ఆళ్లగడ్డ కోర్టు ఆవరణలో శనివారం ఏర్పాటు చేసిన జాతీయ మెగా లోక్ అదాలత్‌కు విశేష స్పందన లభించింది. సీనియర్ సివిల్ జడ్జి సుజాత, జూనియర్ సివిల్ జడ్జి అబ్దుల్ రెహమాన్ ఆధ్వర్యంలో రెండు బెంచ్‌లు ఏర్పాటు చేసి లోక్ అదాలత్ నిర్వహించారు. ఇందులో మొత్తం 348 కేసులను పరిష్కరించినట్లు కోర్టు అధికారులు తెలిపారు.